గెలీలియో మొదట దూరదర్శిని ద్వారా గురు గ్రహాన్ని చూడగలిగినదాటి మానవుడు ఈ గ్రహం గురించి సేకరించ గలిగిన దానికంటే ఎక్కువ సాంకేతిక సమాచారాన్ని ఈ అమెరికన్ వ్యోమనౌక సేకరించి పంపించింది. అయితే గురు గ్రహం మీద ప్రాణికోటి ఉందా, లేదా అని నిర్ధారణగా చెప్పటానికి ఇంకా కొంత సమాచారం లభించేవరకు వీలుకాదు

పయొనీర్-11 గురుగ్రహానికి 26,000 మైళ్ళ దేరువగా దాని ప్రక్కనుంచివెళ్లింది ఇది గంటకు 32,000 మైళ్ళ వేగంతో పయనించే అణుశక్తితోడిన వ్యోమనౌక. ఇది 20 నెలలు 62 కోట్ల మైళ్ల పయనించిన మీదట గురు గ్రహాన్ని దాటివచ్చింది.

దీని కంటే ముందు మరొక అమెరికన్ వ్యోమనౌక పయొనీర్-10 1973 డిసెంబరు 3న అంటే సరిగా ఒక సంవత్సరం ముందు ఇట్లానే గురుగ్రహం ప్రక్కనుంచి వెళ్ళింది. అది 21 నెలలు పయనించి గురు గ్రహానికి 81,000 మైళ్ల ఎడంగా దానిని దాటిపోయింది

ఈ రెండు వ్యోమ నౌకలు మరే మానవ నిర్మిత వ్యోమ నౌకలకంటేకూడా వేగంగా పయనిస్తున్నాయి. ఉదాహరణకు అపోలో వ్యోమనౌకలో తదుపరి వద్దకు వెళ్ళటానికి దాదాపు మూడు రోజులు పట్టింది. మరి పయొనీర్ నౌకలు 11 గంటలలోనే అంతదూరం వెళ్ళగలిగాయి.

అంతేగాదు మరే మానవ నిర్మిత వ్యోమ నౌకలు వెళ్ళనంత దూరం పయొనీర్ నౌకలు వెళ్ళుతున్నాయి. ప్రస్తుతం ఇవి రెండూ శని గ్రహంవైపుగా పయనిస్తున్నాయి. పయొనీర్-10, 1976లో శని గ్రహపు ప్రదక్షిణ శక్తిని దాటిపోతుంది ఆ తరువాత కూడా 1980 వరకు దానికి భూమితో దూరసంబంధాలు ఉంటూ వే ఉంటాయి అన్నదీ అది భూమికి 200కోట్ల మైళ్ళ దూరం దాటిపోతుంది. అంతదూరం నుంచి కూడా అది భూమికి సమాచారం పంపగల్గుతుంది అప్పుడిది యు రెనస్ గ్రహం వైపుకు వెళ్ళటానికి పోతుంది. ఇక, పయొనీర్-11 వ్యోమనౌక 1979లో శని గ్రహాన్ని దాటిపోతుంది.

ఇతరగ్రహాలలో ప్రాణికోటి ఉన్నదో లేదో ఇదమిద్ధంగా తెలియటానికి పరిశోధన కాలం పడుతుంది అయితే ఈ రెండు పయొనీర్ వ్యోమనౌకలు మనిషి ఇతర గ్రహాలకు దేరుకోగలడన్న ఆశను ఇవి కల్గించాయి.

నవజ్యోతి కళా సమాఖ్య సమావేశం

హైదరాబాద్, జనవరి 2

నవజ్యోతి కళా సమాఖ్య సర్వసభ్య సమావేశం జమీస్తాన్‌పూర్ ప్రభుత్వోన్నత పాఠశాలలో ఇటీవల శ్రీ ఎ. పెంటయ్య అధ్యక్షతన జరిగినది.

నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ ప్రభాకర్ యాదవ్, ఉపాధ్యక్షులుగా శ్రీ దేవదత్త, శ్రీ హనుమంతరావు కార్యదర్శిగా శ్రీ కావ్యసుధ ఎన్నికైనారు.

వేములవాడ సమితి ప్రగతిపై సావనీరు

వేములవాడ, జనవరి 2

వేములవాడ పంచాయతి సమితి గత 15సంవత్సరాల్లో సాధించిన ప్రగతిగూర్చి ఒక సావనీరును ప్రచురించాలని ఇటీవల శ్రీ సి. హెచ్. భగవంతరావు అధ్యక్షతన జరిగిన స్థాయి సంగం తీర్మానించినది.

నిజామాబాద్ అంబేడ్కర్ యువజన సంఘం

నిజామాబాద్, జనవరి 2

అంబేడ్కర్ యువజన సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ బి. జారికం అధ్యక్షతన జరిగింది. సంఘం కార్యదర్శి వార్షిక కార్యకలాపాల నివేదికను సభకుసమర్పించారు వార్షిక ఆదాయ వ్యయములు ఆమోదించారు. ఈ కింది కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది.

అధ్యక్షులు: శ్రీ ఆర్. బి. పోచయ్య ఉపాధ్యక్షులు; శ్రీ ఎస్ రాజేశ్వర్, కార్యదర్శి శ్రీ దన్‌రాజ్, నిర్వాహక కార్యదర్శి శ్రీ షహీద్ సంయుక్త కార్యదర్శులు శ్రీ సంజీవరావు శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ, కోశాధికారి శ్రీ భాస్కర్ కార్యనిర్వాహక సభ్యులుగా శ్రీయుతులు శ్రీ గంగాధర్, పాపయ్య, జి.గంగాధర్, సాయిలు, లక్ష్మణ్, లింగేశ్వర్, చిన్నన్న, ఉదయ్య, డి.గంగాధర్, దీనదయాల్, దుర్గయ్య, సదాశివ ప్రభృతులు ఉన్నారు

ఉన్నవ లక్ష్మీనారాయణ 97వ జయంతి

హైదరాబాద్, జనవరి 2

ప్రముఖ స్వాతంత్ర్య తియోధుడు, సంఘ సంస్కర్త, బాసర్ "మాలపల్లి" నవలా రచయిత స్వర్గీయ ఉన్నవ లక్ష్మీనారాయణ 97వ జయంతి ఉత్సవాలు ఇక్కడి చిక్కడపల్లిలోని ఆంధ్ర విద్యాలయం హైస్కూలు ఆవరణలో ఈనెల 1 నుండి మూడురోజులపాటు జరుపుతున్నారు

నేడు జరిగినసభకు నాటక కళపై విదేశాలలో శిక్షణ పొంది వచ్చిన ప్రముఖ నటుడు శ్రీ ఎ. ఆర్. కృష్ణ అధ్యక్షత వహించారు

శ్రీ నగ్నముని ప్రభృతులు సభలో ప్రసంగించారు. ఈ ఉత్సవాల సందర్భంగా ఈ మూడురోజులు ఆంధ్ర విద్యాలయం ఆవరణలో 50 మంది కళాకారులు పాల్గొనే మాలపల్లి నాటకాన్ని ప్రదర్శిస్తున్నారు.

హింద్ మజ్దూర్ సభతో సోషలిస్టుపార్టీ తెగతెంపులు

కాలికోట్, జనవరి 2 (పి. టి. ఐ.)

సోషలిస్టు పార్టీ హింద్ మజ్దూర్ సభతో తెగతెంపులు చేసుకొన గలదని పార్టీ చైర్మన్ శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నేడిక్కడ పకటించారు.

సోషలిస్టు పార్టీ జాతీయ మహాసభ నిన్న అర్ధ రాత్రి రాజకీయతీర్మానం ఆమోదంతో ముగిసింది

నాలుగు రోజులు జరిగిన మహాసభలో పార్టీ నియమావళిలో కొన్ని సవరణలు చేశారు.

మహాసభ పరిసమాప్తి అనంతరం శ్రీ ఫెర్నాండెజ్ నేడిక్కడ ప్రెస్‌క్లబ్‌లో మాటాడుతూ హింద్ మజ్దూర్ సభ (హెచ్. యం. యస్) నాయకత్వం కాంగ్రెస్‌వాదుల చేతులలోనికి వెళ్లిపోయిందని దాని స్వాతంత్ర్యపరతకోలాలన్న తలంపు తమకు లేదని అన్నారు

హింద్ మజ్దూర్ సభ లోగడ సోషలిస్టు పార్టీకి అనుబంధ సంస్థగా ఉండేది

పార్టీ ట్రేడ్ యూనియన్ కార్యకర్తల సమావేశం ఉత్తరలోజరుగగలదని అందులో "సోషలిస్ట్ ట్రేడ్ యూనియన్ సెంటర్" ఏర్పాటు జరుగ గలదని ఆయన ప్రకటించారు.

తిరుపతిలో హిందూధర్మ మహా సమ్మేళనానికి చురుకుగా సన్నాహాలు

హైదరాబాద్ జనవరి 2

తిరుపతిలో ఈనెల 22, 23 తేదీలలో ధర్మోద్ధారక శ్రీ మాధవ విద్యారణ్యస్వామి వారి పేరున 5 ఎకరాల స్థలములో ప్రత్యేకంగా ఏర్పాటు చేసున్న "విద్యారణ్య నగర్"లో విశ్వహిందూ పరిషత్ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో హిందూధర్మ మహాసమ్మేళనం జరుగుతుంది

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి 20 వేల మంది ప్రతినిధులు ఈ సమ్మేళనానికి హాజరౌతున్నారు

18 సంవత్సరాలపైబడిన వయస్సుగల హిందూస్త్రీలు పురుషులు ప్రతినిధిత్వ సుంకముగా 11 రూపాయలు చెల్లించి ఈసమ్మేళనానికి ప్రతినిధులుగా హాజరు కావచ్చును

ప్రతినిధులందరూ 21 రాత్రి 9గంటలలోగా తిరుపతి చేరుకొని ప్రతినిధిత్వ సుంకము చెల్లించిన రసీదు చూపించి ప్రతినిధిత్వ బాడ్జీలను పొందవలసియుంటుంది

ప్రతినిధులు కిందటికి 21 రాత్రి, 22 ఉదయము, రాత్రి 23 ఉదయము రాత్రి మొత్తము అయిదుపూటల భోజనంఏర్పాటు మాత్రం సమ్మేళన నిర్వాహక సంగమే చేసుంది, వసతి సౌకర్యంకూడా ఏర్పాటు చేసుంది.

కాఫీలు, ఉపహారాలు కావలసినవారు స్వంతఖర్చులపై వాటిని పొందేటు వీలుగా క్యాంటీన్‌లు ఏర్పాటు చేసారు

నగరంనుండి, వివిధ జిల్లా తాలూకా కేంద్రాలనుండి కూడా ఈ సమ్మేళనం సందర్భంగా తిరుపతికి టూరిస్టు బస్సులు ఏర్పాటుచేశారు. కేవలం తిరుపతి సభలకు మాత్రమే వచ్చి తిరిగి వెళ్ళగోరువారు ఒక్కొక్కరూ 60 రూపాయల ఖర్చుతో సరిపెటుకొనే వీలుంటుంది.

సమ్మేళనం సమాప్తమైన తర్వాత 24వ తేదీన ఉదయం4గంటలనుండిసాయంత్రం 6 గంటలవరకు సమ్మేళన ప్రతినిధులకు తిరుపతి వేంకటేశ్వరుని ధర్మ దర్శనానికి ప్రత్యేకమైన ఏర్పాటు చేశారు.

ఈ సమ్మేళనంలో ముఖ్యంగా దేవాలయ ధర్మకర్తల సమావేశం, విద్యార్థులు ఉపాధ్యాయుల సమావేశం సాధు, సన్యాసుల సమావేశం మహిళాసమావేశం యువజన సమావేశం అనే ఐదు సమావేశాలు జరుగుతాయి

హిందువులలో ప్రాథమిక సమైక్యత పరమమానవతా భావమే హిందూత్వము హిందువులలో హిందూసమాజంలో అంతర్గత అస్పృశ్యత, ఆదర్శ హిందూ గృహము అనే అంశాలపై ఉపన్యాసాలు జరుగుతాయి

ఈ సమ్మేళనం సారథ్య సంగంలో అధ్యక్షులుగా తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ శ్రీ సి.అన్నారావు, ఉపాధ్యక్షులుగా చిత్తూరుజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ వారణాసి రామస్వామిరెడ్డి, హైదరాబాద్ ప్రముఖులు శ్రీ కొత్తూరి సీతయ్యగుప్త, ప్రధాన కార్యదర్శిగా మాజీ మంత్రి శ్రీ ప్రభాకరరెడ్డి సభ్యులుగా మాజీమంత్రి శ్రీ రామచంద్రరావు కాకాటి, ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ శ్రీ రావాడ సత్యనారాయణ, ప్రముఖ పండితులు శ్రీ ఖండేరావు ఇనకర్ శ్రీ దివాకర్ల వేంకటావధాని ప్రముఖ వక్తలు శ్రీయుతులు అలూరి వీరేశలింగం గుప్త, జగన్‌లాల్ విజయవర్గి, బోకారిలాల్ శిపొడియా బృందావన్‌లాల్ పిట్టి ప్రభృతులు ఉన్నారు

పరిషత్ అధ్యక్షుడు శ్రీ భగవత్‌సింగ్ రాజా, సింధియా రమణ్ బాలాసాహెబ్ దేవరస్ ప్రభృతులు హాజరౌతున్న ఈ సమ్మేళనాన్ని శ్రీ శృంగేరి శంకరాచార్య పారంభోత్సవం చేసారు

స్వామి చిన్మయానంద ఈ కార్యక్రమానికు మార్గదర్శకం వహిస్తున్నారు

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు సహాయ సహకారాలు అందిస్తున్నారు

గయానాతో సాంస్కృతిక ఒప్పందం

న్యూఢిల్లీ, జనవరి 2

గయాన భారతదేశాల మధ్య కుదిరిన సాంస్కృతిక-ఒప్పందంపై గతనెల 20వ తేదీన జార్జిటవున్‌లో సంతకాలు జరిగాయి. గయానా తరపున గయానా ప్రభుత్వ విదేశ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ ఎస్. ఎస్. రాంఫాల్, భారతదేశం తరపున భారత హైకమీషనర్ డా. గోపాల్‌సింగ్ సంతకాలు చేశారు. ఉభయదేశాలలోని విశ్వవిద్యాలయాలు, సాంకేతిక, వైజ్ఞానిక, శాస్త్ర, కళాధ్యయన సంస్థలమధ్య సహకారం పెంపొందింప చెయ్యడానికి ఇందువల్ల వీలుకలుగుతుంది. భారత ప్రతినిధులు, గయానా ప్రతినిధులు భారతదేశాన్ని సందర్శించడానికి, సాంస్కృతిక, విద్యావిజ్ఞానిక శాస్త్ర, కళా రంగాలలో పనిచేసే అభ్యర్థులకు విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు చెయ్యడానికి కూడా ఇందువల్ల వీలుకలిగింది.

బొల్లారం యువజన సంఘ ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, జనవరి 2

నిర్మాణాత్మక కార్యక్రమాల్లో యువజనులు ప్రధాన పాత్ర వహించాలని ప్రభుత్వము అమలు జరుపుతున్న అభ్యుదయ కార్యక్రమాలకు భాగస్వాములు కావాలని వేములవాడ పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ సి హెచ్. భగవంతరావు వేములవాడ పంచాయతి సమితిలోని బొల్లారము యువజన సంగము ప్రారంభోత్సవ సందర్భంగా ఏర్పాటైన బహిరంగ సభలో యువకులకు హితవు చెప్పారు.

యువజన సంగానికి ప్రారంభోత్సవము చేసిన వేములవాడ సమితి మండలాభివృద్ధి అధికారి శ్రీ ఎస్. సత్యనారాయణనాయుడు ఈ సందర్భంగా మాటాడుతూ యువజన సంగము తన గ్రామాభివృద్ధికి కృషిచేసి ఆదర్శప్రాయమవుతుందని పాల్గొన్నవారి హితవు చెప్పారు.

యువజన సంగము అధ్యక్షుడు శ్రీ పి. రామిరెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామానికి పాఠశాల భవనము హన్మాజిపేట గ్రామాన్ని కలుపుతూ రహదారిని నిర్మించ వలసిన దిగా విజ్ఞప్తి చేశారు

సర్పంచు శ్రీ టి. నారాయణ మాట్లాడుతూ బొల్లారము గ్రామ జనాభా తక్కువగానే ఉన్నా స్వయంకృషితో గ్రామపంచాయతి భవనాన్ని నిర్మించుకున్న గ్రామమని అభినందించారు.

అంతకుపూర్వము వేములవాడ సమితి అధ్యక్షులు శ్రీ సి. హెచ్. భగవంతరావు గ్రామ పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం చేశారు గ్రామ పురజనులు అధ్యక్షులు వారికి గ్రామ ముఖ్య వీధులగుండా పురేగించారు.

నిజామాబాదు జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల కార్యవర్గం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జనవరి 2

తెలంగాణా నాల్గవ తరగతి ఉద్యోగుల వార్షిక సభ యిటీవల స్థానిక యస్. జి. టీస్ హోమ్‌లో సెంట్రల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ బి. ఓదయ్య అధ్యక్షతన జరిగింది.

1975, 1976 రెండు సంవత్సరములకై కింది కార్యవర్గం ఎన్నుకోబడింది:

గౌరవ అధ్యక్షులు శ్రీ వి రాజారాం, అధ్యక్షులు శ్రీ బి. సాంబయ్య, సంయుక్త అధ్యక్షులు శ్రీ యస్. గోపాల్, ఉపాధ్యక్షులు శ్రీయుతులు యమ్. ఎ సత్తార్, ఎ రాజయ్య, జి. మల్లయ్య, యం ఎ రసూల్. ప్రధాన కార్యదర్శి శ్రీ షేక్ వాసేన్, సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు సాయిలు, షేక్ మహమూద్ జి. పోచన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీలు శ్రీయుతులు బి బాలమల్లయ్య మహ్మద్ కాసిం, వి. పటు, సాంస్కృతిక కార్యదర్శి శ్రీ కె నారాయణ పబ్లిసిటీ కార్యదర్శులు శ్రీయుతులు ఆర్ భగవాను, ఆర్. భగవంతం, చిన్నయ్య, కె రాజయ్య కోశాధికారి శ్రీ కె. గంగారామ్.

లటుపల్లిలో పన్నులు పూర్తిగా వసూలు

మహబూబ్‌నగర్, జనవరి 2

మహబూబ్‌నగర్ జిల్లా లటుపల్లి గ్రామంలో పన్నులనుమాఫీ నూరుశాతం వసూలు చేసినట్లు సర్పంచ్ శ్రీ ఎన్. రామారావు తెలియ జేస్తున్నారు.

సిరిసిల్ల తాలూకా వీరశైవ మహాసభ

వేములవాడ, జనవరి 2

సిరిసిల్ల తాలూకా వీరశైవ మహాసభ ఎన్నికలు ఇటీవల జరిగాయి దిగువవారు ఎన్నికైనారు

అధ్యక్షులు శ్రీ కె శివయ్య ఉపాధ్యక్షుడు శ్రీ పరమేశ్వరయ్య కార్యదర్శి శ్రీ జి చంద్రమౌళి సంయుక్త కార్యదర్శి శ్రీ శివలింగం, కోశాధికారి శ్రీ ఎం. వీరేశం.

ప్రకటన

"ఆంధ్రప్రదేశ్ టిన్‌పేటు ప్రొప్రైటర్స్ అసోసియేషన్" పేరుతో ఒక సంస్థ ప్రారంభింపబడినదని, సదరుసంస్థ పేరుకు బదులు "లిమిటెడ్" లేక "ప్రైవేటు లిమిటెడ్" అనేపదాలు అదనంగా లేకుండా పరిమిత బాధ్యతతో కంపెనీగా రిజిస్టరగుటకు లైసెన్సుకై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి దరఖాస్తు పంపబడినదని ఆంధ్ర ప్రదేశ్ జాయింట్ స్టాక్ కంపెనీల 1962వ చట్టం సెక్షన్ 8తో కలిపిదదివున కంపెనీల 1956వ చట్టం సెక్షన్ 26 ప్రకారం ఇందుమూలంగా ప్రకటించడమైనది.

2. కంపెనీ ముఖ్య ఉద్దేశ్యములు దిగువ తెల్పబడినవి టిన్‌పేటును మరి పదార్థంగా ఉపయోగించుట ప్రోత్సహించుటకు మరియు అభివృద్ధి చేయుటకు మరియు వృద్ధులచర్య, టిన్‌పేటు ఫాబ్రికేషన్ వ్యాపారం మరియు వ్యాపారమును నిర్వహిస్తున్న ఫర్ములు మరియు కంపెనీల మధ్య ఐక్యతను త్యాన్ని పెంపొందించుట

3. (ఎ) ఉద్దేశింపబడిన పెట్ కంపెనీ డ్రాఫ్టు మెమొరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ఆఫీస్ పేట, హైదరాబాద్-500006 వద్ద చూడవచ్చును.

3 ఈ దరఖాస్తును ఆక్షేపించే ఏ వ్యక్తి, ఫర్మ్, కంపెనీ లేదా కార్పొరేషన్‌లు ప్రభుత్వానికి తమ ఆక్షేపణలను ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి ముప్పయిరోజులలోగా డిప్యూటీ రిజిస్ట్రారు దిగవర్నమెంటు, ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంటు, ఆంధ్రప్రదేశ్ హైదరాబాదు చిరునామాకు మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్-1కు పంపవలసినదిగా కోరుతూ ఇందుమూలంగా ప్రకటించడమైనది.

తేదీ: 28 డిసెంబరు 1974

సం/- నరహరి ప్రసాద్
దుసిలాల్ డి అగర్వాల్
మరియు ఇతరులు

[ఆర్-5588]

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

శ్రీ మరియు శిశు సంక్షేమశాఖ,
సూపరింటెండెంట్, సర్వీస్‌హోమ్,
మలక్ పేట, హైదరాబాదు.

టెండరు ప్రకటన నెం. 1/74-75

దిగువ తెల్పినవాసిని సరఫరా చేయుటకు మాన్యుఫాక్చరరు లేదా వారికి సంబంధించిన ప్రతినిధులు లేదా డీలర్ నుండి సీలు వేయబడిన టెండరు సూపరింటెండెంట్, సర్వీస్‌హోమ్, శ్రీ మరియు శిశు సంక్షేమశాఖ, మలక్ పేట, హైదరాబాదువారికి కోరబడుచున్నవి.

ఐటెము నెం

1. స్ట్రాబోర్డు 8 కిలోల నుండి 32 కిలోల వరకు
2. అన్ బీచ్‌డ్ పేపర్ 20" × 30"
3. కాలికో (రెడ్ మంచిరకం)
4. కాటన్ టేపు 1" వెడల్పు అన్నిరంగులలో
5. మెదా
6. సుతలి

మెటీరియల్ పూర్తి స్పెసిఫికేషన్, కావలసిన క్వాంటిటీ మరియు నమూనాలు, కొనుగోలు నిబంధనలు వగైరాలను తెల్పే టెండరు ఎంక్వయిరీ టెండరు షెడ్యూళ్ళను దిగువ సంతకం చేసినవారినుండి దరఖాస్తును పంపిస్తే టెండరు షెడ్యూళ్ళ ఖరీదుకుగాను రు. 8/- లను సేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు లేదా దాని బ్రాంచీలలో ప్రభుత్వ ట్రెజరీలో మరియు రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియాలో దిగువ హెడ్ ఆఫ్ అకౌంట్‌కు "088 సెక్యూరిటీ అండ్ వెల్ఫేర్ రసిట్ వెలిటింగ్ టు ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్"కు చెల్లించాలి

ఒరిజినల్ చలాను రసీదును టెండరు డాక్యుమెంటుకై పంపే దరఖాస్తుతో జతపర్చాలి

టెండరును సీలు కవరులోనుంచి "టెండరు పేరుతోసహా ముద్రవేసుకుల సరఫరాకు టెండరు" అని పైన పేర్కొంటూ ఈ కార్యాలయమునకు 6-1-1975వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటల్లోగా చేరునట్లు పంపాలి మరియు టెండరు అదేరోజున మధ్యాహ్నం 3.30 గంటలకు తెరవబడును ఎట్టి కారణం చూపకుండా ఏ టెండరునైనా లేదా అన్ని టెండరును పాక్షికంగా లేదా పూర్తిగా తిరస్కరించుటకు. దిగువ సంతకంచేసినవారికి హక్కుగలదు

సం/- ఎస్ వసంతాదేవి బి ఎస్ సి. బి.ఎల్.
సూపరింటెండెంట్, సర్వీస్‌హోమ్,
శ్రీ మరియు శిశు సంక్షేమశాఖ

భూస్వామ్యవిధానం దుర్బలం శక్తివంతమైన ప్రజాఉద్యమం

వ్యవసాయ కార్మిక కార్యకర్తల రాజకీయ పాఠశాలలో పి. సుందరయ్య ఉద్ఘాటన

కొత్తపల్లి, జనవరి 2

వ్యావసాయిక విప్లవానికి భూమిసమస్య ఇరుసులాంటిదని, పరాన్నభుక్కుల చేతుల్లోంచి మొత్తం భూమిని లాగి భూమిలేని వ్యవసాయ కార్మిక, పేదరైతులకు పంచినప్పుడే భూస్వామ్య విధానం రద్దు అవుతుందని, అందుకు మార్క్సిస్టు దృక్పథంతో తగినఎత్తుగడలనుఅవలంబించిగ్రామీణప్రజాపుద్యమాన్ని శక్తివంత మొనర్చ వలసిన అవశ్యకత వుందని ఇక్కడ జరుగుతున్న రాష్ట్ర వ్యవసాయ కార్మిక 'సంగ కార్యకర్తల రాజకీయ పాఠశాలలో భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య ఉద్ఘాటించారు. వివిధ జిల్లాలనుండి తాలూకా, జిల్లా స్థాయి కార్యకర్తలు 200 మంది ఈ పాఠశాలకు హాజరయారు. పాఠశాల జనవరి 2వ తేదీ వరకు జరుగుతుంది

డిసెంబర్ 27 వుదయం శ్రీ సుందరయ్య, అరుణ పతాకం ఆవిష్కరించటంతో పాఠశాల ప్రారంభమైంది. మొదట ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంగ ప్రధాన కార్యదర్శి శ్రీ యల్. బి గంగాధరరావు మాటాడుతూ 1974లో 800 గ్రామాల్లో 84 వేల సంగ సభ్యత్వం చేర్పించటంజరిగిందని వందలాది గ్రామాల్లో దళంవారిగా కూలిరేట్లు, పాలేర్ల జీతాల పెంపుకోసం, భూమికోసం మున్నగు సమస్యలపై గణనీయంగా వుద్యమం సాగించబడిందని ఈ వుద్యమం అందోళన స్థాయి నుండి పోరాట స్థాయినందుకోటంతో ఒకమలుపుదశలో కార్యకర్తల వర, రాజకీయ చైతన్య స్థాయిని మరింత పెంపొందింపచేసేందుకు జరుగుతున్న ఈ పాఠశాలకు ఎంతో ప్రాముఖ్యత స్థానంది అన్నారు

పిమ్మట శ్రీ పి. సుందరయ్య గ్రామీణ ఆర్థిక పరిస్థితులు, వ్యవసాయిక విప్లవం మున్నగు పాఠ్యాంశాలను బోధించారు ఇలా అన్నారు. ఆదిమ కాలంలో తెగల సమాజం ఉన్నంత కాలం భూమి వ్యక్తిగత ఆస్తిగాలేదు రాజుల పరిపాలనలో కూడా భూమి అతనిదేతిలో లేదు. అందరికీ భూమిమీద హక్కుండేది. తెగల తరువాత భూస్వామ్య దేశాలలో ఇంకో పద్ధతిలో ఈ పరిణామం జరుగుతూ వచ్చింది. దాదాపు బిటిష్‌వారువచ్చి పెత్తనంచేసేదారి పద్ధతి ప్రవేశపెట్టేవరకు భూమి వ్యక్తిగత ఆస్తిగా ఉండేదికాదు. ఆ తర్వాత భూ

రాష్ట్రంలో వచ్చేనెల జయప్రకాశ్ పర్యటన

హైదరాబాద్, జనవరి 2 (పి టి ఐ)

సర్వోదయనాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ, ఆంధ్రప్రదేశ్ కమిటీ నాయకులు, కర్ణాటక - తెలంగాణ దక్షిణరాష్ట్రాలలోను ఫిబ్రవరి రెండవ వారం నుండి 18రోజులపాటు పర్యటిస్తారు. అఖిల భారత సర్వసేవా సంఘం సభ్యుడు కార్యదర్శి శ్రీ శాంతూర్‌దాస్ బాంగ్ నేడిక్కడ వివరించారు.

రాష్ట్రంలోని 14 జిల్లాలలో పర్యటించి సర్వోదయ తిరిగి వచ్చిన శ్రీ బాంగ్, శ్రీ జయప్రకాశ్ పర్యటనకు మూడు ప్రయోజనాలు ఉన్నాయన్నారు. బీహార్ ఉద్యమాన్ని గూర్చి ప్రజలకు తెలియచేయడం, బీహార్ ఉద్యమానికి నిధులు సేకరించడం, ఇక్కడి పరిస్థితులను అధ్యయనం చేసుకోవడం- ఆ ప్రయోజనాలని ఆయన అన్నారు.

శ్రీ జయప్రకాశ్‌నారాయణ ఇక్కడికి తన్నివత్తుడు రెండు లక్షల రూపాయలు నిధి సమర్పించాలని ప్రతిపాదించారని ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి కార్యదర్శి శ్రీ తుంబలి శర్మ చెప్పారు.

సర్వోదయ నాయకులు ఒక్కొక్క జిల్లాలో మూడేసి రోజులు పర్యటిస్తారని శ్రీ బాంగ్ చెప్పారు.

జిల్లాల పర్యటనలో శ్రీ బాంగ్ వెంట మాజీ మంత్రి పి పి తిమ్మారెడ్డి, శ్రీ సురభి శత్రుఘ్నా ఉన్నారు. బీహార్ ఉద్యమాన్ని గూర్చి మన గ్రామాలకు తెలుసుకోవాలని రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని బీహార్ ఉద్యమంపై వచ్చిన ఆరోపణలు కేవలం అపోహలేనని కూడా ప్రజలకు తెలిసి పోయినదని శ్రీ బాంగ్ అన్నారు. విదేశాలకై తాను సభలలో చేసిన విజ్ఞప్తులపై ఆక్కడి ఆక్కడ రెండువ్వల వేల రూపాయలు వసూలైనదన్నారు

జూపాక గ్రామంలో శిక్షణ శిబిరం

(ఆంధ్రభూమి విలేకరి)

హుజూరాబాద్, జనవరి 2

కరీంనగర్ జిల్లా కమలాపురం ఆరోగ్య సిబ్బంది మొన్న హుజూరాబాద్ తాలూకా జూపాక గ్రామంలో ప్రపంచ ఆరోగ్య సంవత్సర సందర్భంగా శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు.

శిబిరాన్ని ప్రారంభిస్తూ హుజూరాబాద్ సమితి అధ్యక్షులు శ్రీ కె కొయిరెడ్డి "దేశ పురోగమనానికి కుటుంబ నియంత్రణ అవశ్యకతను, ప్రజారోగ్య కార్యక్రమంలో పౌరుల పాత్రను" వక్కాణించారు.

గ్రామ పెద్దలు, యువజన సంఘ నాయకులు "ఆరోగ్య కమిటీలు" ఏర్పాటు చేసుకొని తద్వారా జనాభా సమస్యను తగ్గించడానికి నిర్ణయించుకొన్నారు. అంటువ్యాధి పోలియో నిరోధక మందును వారికి ఉచితం చేసుకొని గ్రామ పిల్లల్ని పోలియో వ్యాధి నుండి రక్షించుకొనడానికి నిర్ణయించారు.

డాక్టరు డి రామచంద్రరావు, శ్రీ కె. కిషన్ డి హెచ్. ఇ. శ్రీ ఆర్. విఠారెడ్డి సర్పంచ్ జనాభా సమస్య కుటుంబ నియంత్రణ ఆవశ్యకతలు గురించి వివరించారు.

యువజన సంఘ నాయకుడు శ్రీ కె. ఆనందరెడ్డి ఈ శిబిరానికి అధ్యక్షత వహించారు.

శ్రీ ఎస్. సూర్యప్రకాశ్ [illegible]దన సమర్పణ చేశారు.

ప్రిన్సిపాల్ లేని పెద్దపల్లి ఐ టి ఐ

పెద్దపల్లి, జనవరి 2

పెద్దపల్లి ఐ టి ఐ ప్రిన్సిపాల్ పదవిని 18 రోజులు ఖాళీ ఉండడంవల్ల ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనని పెద్దపల్లి సర్పంచ్ శ్రీ పి రామయ్య తీవ్రంగా విమర్శించారు. కరీంనగర్ ఐ. టి. ఐ. ప్రిన్సిపాల్‌కు పెద్దపల్లి ఐ టి. ఐ. పర్యవేక్షణ బాధ్యత కూడా అప్పగించినందున ఈసంస్థ విద్యార్థులు, సిబ్బంది చిక్కులకు గురవుతున్నారని ప్రభుత్వం వెంటనే ప్రిన్సిపాల్‌ను నియమించాలని కార్యదర్శి విజ్ఞప్తి చేస్తున్నారు.

5వ తేదీన కళావాణి వార్షికోత్సవం

హైదరాబాద్ జనవరి 2

యువజన సాంస్కృతిక సంస్థ కళావాణి వార్షికోత్సవాలు ఈ నెల 5వ తేదీన అబిడ్స్‌లోని టెంపుల్ బార్డ్ గార్డన్ స్థానంలో జరుగుతాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారని కార్యదర్శి విజ్ఞప్తి చేస్తున్నారు.

పది నెలలుగా డాక్టరు లేని ఆసుపత్రి

హుజూరాబాద్, జనవరి 2

కరీంనగరు జిల్లాలోని ఇంతెంకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత 10 నెలలుగా డాక్టరు లేక ప్రజలు ఎంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ఆసుపత్రికి పోస్ట్ చేసిన డాక్టరు దీర్ఘకాలిక సెలవుపై ఉన్నారు.

పెద్దపల్లి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వి. వెంకటరెడ్డి ఈ వివరాలన్నిటి తీసుకువచ్చి వివరించారు. గ్రామీణ పాంతాలలోనూ, ఇతరులకు సత్వరమే ఇతర పాంతాలలోనూ సేవలందిస్తున్న డాక్టర్లు దీర్ఘకాలిక సెలవులు పెడుతూ కొందరు ప్రైవేటు ప్రాక్టీసు జరపడానికు అలవాటుపడ్డారని ఎన్నుకొంటున్నారని అన్నారు. కొందరు ప్రభుత్వోద్యోగాలకు రాజీనామాలిచ్చి ప్రైవేటు ప్రాక్టీసు ప్రారంభిస్తున్నారని ప్రభుత్వము వైద్య నిర్వహణకై ఒక్కొక్క విద్యార్థిపై వేలవేల దాకా వ్యయము చేస్తుందని ఇలాంటి వారివలన ప్రభుత్వము ఏ ఉపయోగము పొందుతుందని ప్రశ్నించారు.

జంగంమెట్ జంగాల నూతన కార్యవర్గం

హైదరాబాద్, జనవరి 2

ఇటీవల శ్రీనివాసపురి కాలనీలో ఆంధ్ర జంగం సంఘ కార్యవర్గం ఏర్పడింది.

కార్యనిర్వాహకులుగా ఈ క్రింది వారు ఎన్నికైనారు అధ్యక్షులు శ్రీ కె వేంకటయ్య ఉపాధ్యక్షులు శ్రీ కె ఎల్లయ్య, కార్యదర్శి శ్రీ నిరంజన్ వెంకటేశం, సంయుక్త కార్యదర్శులుగా శ్రీ యం టి. జె. జంగయ్య, ఎస్. కాలయ్య, కోశాధికారి శ్రీ కె. జంగయ్య సహాయకార్యదర్శిగా శ్రీ టి. వసంతకుమార్, సహాయకులుగా శ్రీ కె. పెంటయ్య మరి ఐదుగురు కార్యవర్గ సభ్యులుగాను ఎన్నికైనారు.

ఆంధ్ర ప్రదేశ్ శాసన శేమమండలి సభ్యుడు ఐదవల విశ్వనాథం ఐ టి. సి. నిర్వహించిన "మేడ్‌ఫర్ ఈజ్ అదర్" బాటిల్ పథకాన్ని సందర్భంగా ప్రకటించిన సావనీర్‌ను సంక్షేమమండలి కార్యదర్శి, డాక్టర్ తిరుమలరావుకు ఐ టి. సి బాంచి మేనేజర్ రంగనాథన్ అందచేసినప్పటిదృశ్యం

వాటర్ గేట్ కేసులో నల్గురు అధికారులుదోషులని నిర్ణయం

వాషింగ్టన్, జనవరి 2 (రాయిటర్)

అమెరికా మాజీ అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ అంతరంగిక సిబ్బందిలో ముఖ్యులైన ముగ్గురు అధికారులు వాటర్‌గేట్ కేసులో దోషులని జూరీ నిర్ధయించినది

దోషులుగా నిర్ధయించబడినవారు మాజీ అటార్నీ జనరల్ జాన్‌మిచెల్, వైట్ హౌస్ అధికారులు హెచ్. ఆర్. (బాబ్) హాల్డెమన్, జాన్ ఎరిక్‌మన్.

న్యాయ నిర్వహణకు అవరోధం కలిగించడానికి పథకాలలో అత్యున్నత స్థాయిలో రెండేళ్లపాటు కుట్ర జరిగినదని సంవత్సరాదిరోజున ఇచ్చిన తీర్పులో జూరీ అభిప్రాయపడినది

మాజీ సహాయ అటార్నీ జనరల్ రాబర్ట్ మర్డియాన్ కూడా దోషిగని జూరీ నిర్ధయించినది. జయిలో ఐదవ నిందితుడైన జేమర్ కెమ్నెర్ పార్టీ కనస్నిక్సన్ మాత్రం వదిలేసినది. పార్కిన్‌సన్ నిక్సన్ రెండవ పౌరి ఎన్నికలలో పోటీలేసినప్పుడు ఆయన ప్రచారాధికారిగా పని చేశాడు పార్కిన్‌సన్ ఒక్కడినే అన్ని అభియోగాలనుండి జూరీ విముక్తుడిని చేసినది

నిక్సన్‌పైన కూడా కుట్రకు మూలకారకుడని అభియోగం దాఖలు చేశారు. కాని అధ్యక్షుడు ఫోర్డ్ ఆయనకు సంపూర్ణ క్షమాభిక్షను ముందే ప్రకటించినందున కోర్టులో ఆయనపై ఎటువంటి చర్యతీసుకోడానికి ఆస్కారం లేకుండా పోయింది.

నలుగురు అధికారులను ప్రత్యేకంగా నిర్ధయించినా తీర్పుపై వైట్‌హౌస్ ప్రతినిధులు ఎటి వ్యాఖ్యానము చేయలేదు అయితే ఈ అధికారులకు అధ్యక్షుడు క్షమాభిక్ష ప్రకటించే అవకాశం మాత్రం లేదని తెలుస్తున్నది ఈ తీర్పుపై అపీలు చేసుకోడానికి వారు సిద్ధపడుతున్నారు

నిక్సన్ కాలంలో జాన్‌మిచెల్ మూడేళ్ళపాటు అటార్నీ జనరల్‌గా పని చేశారు. హాల్డెమన్ వైట్‌హౌస్ సిబ్బంది ప్రధానాధికారిగా పని చేశారు ఎరిక్‌మన్ నిక్సన్‌కు దేశీయాంగ సలహాదారుగా ఉన్నారు. మొదట ఇద్దరికి 25ఏళ్ళ శిక్షలు 85వేల డాలర్ల జుర్మానా విధించబడ్డ ఎర్లిక్‌మన్‌కు 20ఏళ్ల జైలుశిక్ష విధించబడ్డ జడ్జి జాన్‌సిరికా ఈ వారంలోనే శిక్షల గురించి తమ తీర్పు చెప్పారు

జూరీ తీర్పు వెలువడగానే జాన్‌మిచెల్ కళ్ళలో నీళ్ళు నిండినవి పార్కిన్‌సన్‌ను వదిలివేసినా తీర్పుపట్ల మిచెల్ ఆయన వకీలు చెప్పి ఆనందంలను తెలిపారు.

బాన్స్‌వాడ, పిట్లు గ్రామాలలో వర్తకుని ఇండ సోదా

95వేల రూపాయలపరుకు స్వాధీనం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జనవరి 2

బాన్స్‌వాడ, పిట్లు గ్రామాలలో అహార ధాన్యాలు, రసాయనిక ఎరువుల వ్యాపారం, పడిత్వాపారం, రెస్టమెంట్లు వ్యాపారం చేసే చిదుర నిర్వహణలు గోదాములపై ఒకే సమయములో విజిలెన్స్ పోలీసులు అకస్మాత్తుగా దాడులు జరిపి ప్రభుత్వ ధరల ప్రకారం 95వేల రూపాయలవిలువ చేసే ఆహార ధాన్యాలను, రసాయనిక ఎరువులను, సిమెంటు, నియంత్రిత సరుకులను పట్టుకున్నారు

యివిగాక ఒక క్వింటాల్ రాగి వస్తువులను, కిలోలో బంగారు వగలను కూడా పట్టుకున్నారు

Printed by K. R. Pattabhiram B.A for the Proprietor of The Deccan Chronicle Press, 16 Sarojini Devi Road Secunderabad Managing Editor and Publisher K. R. Nandagopal L.M.E.E. Editor Gora Shastry.

రాష్ట్రపతి శిక్షణ శిబిరం ముండలికి

ఐ. టి. సి. విరాళం

హైదరాబాద్, జనవరి 2

ఐ. టి. సి ఇటీవల నిర్వహించిన "మేడ్‌ఫర్ ఈజ్ అదర్" ప్రదర్శన ద్వారా ఏర్పాటైన 18 వేల రూపాయల మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ శాసన సంక్షేమ మండలికి విరాళంగా ఇచ్చారు

పశుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ భగవాన్‌దాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు శ్రీమతి పద్మా భగవాన్‌దాస్ సహకారులు పంచి పెట్టారు.

నిజామాబాదు జిల్లాలో అగ్ని ప్రమాదాలు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, జనవరి 2

బోధన్ తాలూకా కుర్నాపల్లి గ్రామములో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇరువైన నాయి పనులు, ఒక పశువులు దాదాపు రెండు లక్షల రూపాయల ఆస్తి, దాన్యం దగ్ధమైనాయి

బాన్సువాడ తాలూకా బూర్గుల్ గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో పశువులపాకలు, పశుగ్రాసం కాలిపోయినవి బోధన్ తాలూకా రాయకూరు గ్రామంలో ఒక అసామీకి చెందిన కొంపలో వున్న ధాన్యపు కుప్ప అగ్ని పథంలో కాలిపోయింది.

నిజామాబాద్‌లో గరల్స్ హాస్టల్ నిర్మాణానికి నిధుల మంజూరు

నిజామాబాద్ జనవరి 2

నిజామాబాద్‌జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ వ్యవహారాల స్థాయీ సంఘం ఇటీవల సమావేశమై నిజామాబాద్‌లో బాలికల విద్యార్థినుల హాస్టల్ నిర్మాణానికై లక్షరూపాయలు మంజూరు చేశారు.

హరిజనవాడలలో స్నానాల గదుల నిర్మాణానికై 10వేల రూపాయలు, ఉపకార వేతనాలకై 42 వేల రూపాయలు మంజూరు చేశారు.

నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జనవరి 2.

బార్ అసోసియేషన్ వార్షిక సమావేశము యిటీవల జరిగింది యిందులో 1975 సంవత్సరానికు క్రింది కార్యవర్గం ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు:- శ్రీ యం. గంగారెడ్డి ఉపాధ్యక్షులు:- శ్రీ ఆకర్ మొహియుద్దీన్ అన్నారి కార్యదర్శి:- శ్రీ జగపతిరావు జేరముల్ సంయుక్త కార్యదర్శి శ్రీ విజయకుమార్ గుమాలెదర్ కోశాధికారి:- శ్రీ సదానందరెడ్డి లైబ్రరీ సెక్రటరీ - శ్రీ శంకర్.

నిజామాబాద్ క్లబ్ ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జనవరి 2

స్థానిక క్లబ్ వార్షిక సమావేశం నిన్న రాత్రి జరిగి 1975 సంవత్సరానికి క్రింది కార్యవర్గం ఎన్నుకోబడింది

అధ్యక్షులు:- శ్రీ కె. పెంటయ్య కలెక్టరు ఉపాధ్యక్షులు:- శ్రీ సి. రామస్వామి. పోలీసు సూపరింటెండెంటు కార్యదర్శి శ్రీ బల్లవంత్‌రెడ్డి సంయుక్త కార్యదర్శి:- శ్రీ యస్. శ్రీనివాసరెడ్డి కోశాధికారి:- శ్రీ యస్. యస్. కుమారశర్మ

షక్కర్‌నగర్‌లో సినిమా పాటల పోటీలు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జనవరి 2

కృషి కల్చరల్ అసోసియేషన్, కోదండ అధ్యర్యాన షక్కర్‌నగర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారంనాడు తెలుగు సినిమాపాటల పోటీలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి కోదండ గవర్నమెంట్ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పి. జగన్నాథరావు అధ్యక్షత వహించారు. కృషి కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ పి రామకృష్ణయ్య స్వాగతం చెప్పారు.

షక్కర్‌నగర్ గవర్నమెంటు గర్ల్స్ హైస్కూలు ప్రధానోపాధ్యాయిని శ్రీ జి. వి. కమందర్ పూర్కర్ పాటలపోటీలను యిక్కడ ప్రారంభించారు

శ్రీయుతులు జి. కృష్ణమూర్తి, వేణుగోపాల్, శ్రీమతి చంద్రకళ పాటలపోటీల న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

ఈ పాటల పోటీలలో క్రింది యువతీ యువకులు ఎన్నికైనారు.

యువకులు. జి. ఎస్. రామకృష్ణ; దేవిదాస్, పి. పి సుబ్రహ్మణ్యం. యువతులు:- శారద, కె. జానకి, పి హెచ్. సుబ్బలక్ష్మి.

ఉద్మాబజార్ నవయువక మండలి

హైదరాబాద్, జనవరి 2

ఉమాబజార్ నవయువక మండలి వార్షిక సర్వ సమావేశం ఇటీవల జరిగినది; అధ్యక్షులుగా శ్రీ వసంతరావు మాజీకార్ ఉపాధ్యక్షులుగా శ్రీ ఎ. గోపాలరావు ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఆర్ ప్రకాశ్‌సింగ్ సంయుక్త కార్యదర్శిగా శ్రీ సి వసంతసింగ్ రావు కోశాధికారిగా శ్రీ అశోక్‌కపూర్ ఎన్నికైనారు.

పరపతి విధానంలో మార్పులు ఉండవు

రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ జగన్నాథం వివరణ

తిరుపతిరాపల్లి, జనవరి 2

ఆహారధాన్యాలు పత్తి, నూనె గింజలపై రుణాలు ఇవ్వరాదనే రిజర్వ్ బ్యాంక్ విధానంలో మార్పులేదని రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్ శ్రీ యస్ జగన్నాథం నిన్న చెప్పారు.

పరపతి స్థూలీకరణలేదు బ్యాంక్ విధానం కాని పరిమితి విధానం కాని కాదని తిరుపతిరాపలి జిల్లా జడ్జిగుడి ఏర్పాటుచేసిన సత్కారసభలో మాట్లాడుతూ ఆయన అన్నారు

గడచిన ఇరవై ఏళ్లలో జాతీయ బ్యాంకులు ఇచ్చిన రుణ మొత్తం రెట్టింపు అయిందని ఆయన గుర్తు చేశారు

దీన్ని బట్టి కొత్త బ్యాంకులు ఏర్పాటుచేసి నప్పటికీ డిపాజిట్లు పెంగలేదనే వాదనలో నిజంలేదని తూగా రుజువుఅవుతుందని చెప్పారు ఇప్పటికి 1500 బ్రాంచ్‌లు కొత్త బ్యాంకులను ఏర్పాటు చేసివ్నామని. గడచిన ఐదేళ్లలో 5వేలకోట్లను ఎక్కువ బ్యాంకు గ్రామీణ పాంతాలలో ఏర్పాటు చేశామని చెప్పారు

వ్యాపారం మన్నుకోలేకపోతోంది

సోషలిస్టుపార్టీ జాతీయకమిటీ ఎన్నిక

కోయిలకొండ జనవరి 2 (పి టి ఐ)

శ్రీయుతులు పీటర్ ఆల్వారిస్, రామానంద్ తివారీ, శివదేవసింగ్, సమీర్ గుహ, కె. జి. పరిక్షన్ పశ్చిమ సోషలిస్టుపార్టీ జాతీయకమిటీ సభ్యులుగా ఎన్నికైనారు

శ్రీ ఎస్. ఎ. డాంగే, శ్రీ పరిక్షన్, శ్రీ యస్ ఎం యాకూబ్ పార్టీ జాతీయ కమిటీ సభ్యులుగా ఎన్నికైనారు

నిన్న అర్ధరాత్రి పోలిటికల్ వ్యవహారాలపై చర్చలు ప్రారంభించే ఇలా ఉదయానికి పూర్తి అయింది.

పోర్చుగీస్ విదేశాంగ మంత్రి మాస్కోపయనం

న్యూఢిల్లీ జనవరి 2 (పి టి ఐ)

పోర్చుగీస్ విదేశాంగమంత్రి డాక్టర్ మారియో సోరెస్ నేడు మాస్కోకు బయలుదేరి వెళ్ళారు

విన్నత్రిలారు యూనిసో మాస్కోకు బయలుదేరినట్లు పోర్చుగీస్ అధికారులు తెలిపారు

ఎస్ ఎస్ సి, మరియు ఇంటర్ 1975

తరగతులు ప్రారంభింపబడినవి బాలికలకు విశ్రాంతి అవసరం ఉదయం గమనించి పాఠశాలలు నడపగలరు.

రాపూస్ ట్యుటోరియల్స్

బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాదు

ఫోన్: 51577

(Khan & Sons)

పూరి యౌవనం పొందండి



అల్లాతాయిత్ విద్యుత్ సరాలతో [illegible] తెలియజేయు సుమ [illegible] పశ్యాతి గాంధీ డా. రాజాజ్ఞం.ఏ. సం పదించి [illegible] టివిస్తు

ఆరోగ్యాన్ని పొందండి అర్థంతో కేసుల వివరంలో 12 గంటల సమయం దాటును. వేళలు ఉ 9-00 నుండి రాత్రి 9-30.

రాజా డిస్పెన్సరీ

సీవన్‌రోడ్ కాచిగూడ. పక్కన్ బాకీస్‌వద్ద హైదరాబాద్-27. ఫోన్: 62519

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్

ఆఫ్ ఇండియా

(ఫెడరేషన్ ఫర్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ చే స్థాపింపబడినది)

హైదరాబాద్ డివిజనల్ కార్యాలయం

శ్రీ న్యాయపతి, కమ్యూనికేషన్ డివిజనల్ మేనేజర్ ఎల్ ఐ సి ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఆఫీస్, హైదరాబాద్-5. గారి జీవిత బీమా పాలసీ ఇప్పించుటకు ఫోన్ నెం 28081484 పోయినదని మాకు తెలియచేసినది ఈ తేదీనుండి ఒక నెలలోగా ఎవరికైనా మాకు తెలిసి యుండిన పాలసీ ఇప్పించగలరు.

సంతకం జి వి వి శాస్త్రి

డివిజనల్ మేనేజర్

పత్రికా ప్రకటన, హైదరాబాద్

తేదీ 31-12-1974

(ఆర్ -3600)

భారతీయభాషలో సాహిత్యం పట్లు జర్మన్ స్కాలర్ల ఆసక్తి

హైదరాబాద్, జనవరి 2

భారతీయ భాషలలోని సాహిత్యాన్ని అర్థంచేసుకోవలోకి తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తామని జర్మనీదేశపు హిందీస్కాలర్ డాక్టర్ నెస్పుతాల్ బుధవారాడు దక్షిణ భారతహిందీ ప్రచార సభ (ఆంధ్రలో జరిగిన సభలో మాట్లాడుతూ అన్నారు

డాక్టర్ నెస్పుతాల్, డాక్టర్ శ్రీమతి గాన్ లాప్ హైదరాబాద్ వచ్చిన సందర్భంలో హిందీ ప్రచార సభవారు డాక్టర్ అర్జేంద్ర శర్మ అధ్యక్షతన ఒక స్వాగతసభ ఏర్పాటు చేశారు

నెస్పుతాల్ పరిశుద్ధమైన హిందీలో ఉపన్యసిస్తూ ఇంకా ఇలా అన్నారు.

"భారతదేశ రాజ్యాంగంలో 15భాషలకు ఉన్నాయని పేర్కొనందినప్పటికీ ఇక్కడి సమాజాలు పరస్పరమాదరి ఇతర దేశాలకు వచ్చి ఇంగ్లీషులో మాట్లాడుతూ ఉండేటాయి భారతదేశంలో ప్రధాన భాష ఇంగ్లీషేనని యితర దేశాలకు చెందిన మాలోటి వారంతా భావించడం జరుగుతూంది కొద్ది సంవత్సరాలనుంచి యథార్థ పరిస్థితులు యితర దేశాలవారికి యిక్కడి భాషలు గురించి తెలుస్తున్నాయి ప్రపంచ మందలి దేశాలన్నిటలో ప్రజలు హిందీ భాషప్రాశస్త్యాన్ని గుర్తించినవారున్నారు అతరభాషా దేశాలు ఇంగ్లీషు, ఇతర భాషల పేరు అక్కడ ప్రచారంలో ఉన్నాయి భారత దేశం వచ్చి చూసుంటే తెలుగు భాష మాట్లాడేవారి సంఖ్య ఎక్కువని, యీభాష చాలా మధురంగా ఉన్నదని తెలిసినవి నేర్చుకోవాలనే కుతూహలం మాలోటివారికి కలుగుతూంది. ప్రపంచమంతటా ఇంగ్లీషు ఎక్కువ ప్రచారంలో ఉన్నదనే భావం భారతదేశ వాసులో ఎక్కువగా కనబడుతున్నది భారతదేశంలోకూడా ఇంగ్లీషు కొద్దిమందికి తెలుసునని, పాఠశాల స్థాయి ప్రజలకు తెలియదని యిక్కడికి వచ్చిన తరువాతనే మాలోటి యితర దేశాలవారికి బోధపడింది కనుక మీ ఏ భాషలో ప్రపంచమందలి ఇతర భాషలవారందరికీ పరిచయం ఏర్పడేలా చూడటం మనందరి కర్తవ్యమని భావిస్తున్నాను భారతీయ భాషా సాహిత్యం హిందీలో ప్రకటిస్తే ద్వారా ప్రపంచమందలి యితరదేశాల ఆసాహిత్యాన్ని తేలికగా తమ భాషల్లోకి అనువదించుకోవడం జరుగుతుంది అందుకు భారతీయులు కృషిచేయడం అవసరమని భావిస్తున్నాను

మీ మీ భాషా సాహిత్య విశేషాలు జర్మనీ భాషలోకి తన్నగాతెచ్చుకునేందుకు తప్పక ప్రయత్నిస్తామని మా పక్షాన ప్రకటిస్తున్నాను.

డా శ్రీమతి గాన్‌లాప్ మాట్లాడుతూ భారత దేశంలో స్త్రీల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ అన్ని రంగాల్లోను రాకపోవడంతో స్త్రీలు ముందుకు వచ్చేందుకు పరియైన అవకాశాలు లేకపోయినప్పటికీ వెనుకటికి కి ఎక్కువగా భారత దేశ స్త్రీలు అనేక రంగాల్లో ముందంజ వేస్తున్నందుకు సంతోషం ప్రకటించారు

మధురమైన తెలుగుభాష యెడ తమ ఆప్యాయతను ప్రకటించారు భారతదేశ స్త్రీల సమస్యలు సామాజిక సమస్యలకు సంబంధించిన నవలలు, కథలు, అస్పృశ్యత భావలోకి అనువదించేందుకు ప్రయత్నయత్నించగలమని కూడా హామీ ఇచ్చారు హిందీ తెలుగు, పండితులు ఎక్కువగా సంఖ్యలో వచ్చారు. అడిగిన ప్రశ్నలన్నిటికి సమాధానాలు ఇచ్చారు

కార్యదర్శి వేమూరి రాధాకృష్ణమూర్తి స్వాగతం చెప్పి అతిథులను పరిచయం చేశారు. సభ పక్షాన పద్మశ్రీ పద్మనాభం హిందీ గ్రంథాలు, మిత్రులు గా హిందీద్వారా తెలుగు నేర్చుకొనే పాఠ్య పుస్తకాలు అతిథులకు అందజేశారు ఇండియా అండ్ పబ్లిక్ దేశాలు రెండూ కలిసుకొన్న సాంస్కృతిక విప్లవం ప్రజాం హిందీ ఇన్మనీ. జర్మనీ - హిందీ విమంటపం నిర్మాణార్థం విరివిగా జర్మన్ ప్రభుత్వ పక్షాన భారతదేశం వచ్చారని. తాం మ సంవత్సరాలను ఏ హిందీ పరీక్ష హిందీలో పాఠ్యాంశం నుపాఠించారని పరీక్షలు రాసి పట్టాలు పొందారని ఇప్పుడు హిందీ పరీక్షలు రాసి పట్టాలు పొందారని యీ తేదీనుండి ఒక నెలలోగా ఎవరికైనా మాకు తెలియజేయండి మా పాలసీ ఇప్పించగలము.

సంతకం జి వి వి శాస్త్రి

డివిజనల్ మేనేజర్

పత్రికా ప్రకటన, హైదరాబాద్

తేదీ 31-12-1974

1975 జనవరి 8 నుండి 14వ తేదీవరకు

"మ్యూజియం వారం" లో

అర్ధరేటుపై

సెంట్రల్ మ్యూజియం

దర్శించండి!

దర్శించు వేళలు :- ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు.

స్త్రీల రోజు: 10 జనవరి. 1975

ఆకాశవాణి

శనివారం 4-1-1975

హైదరాబాద్ -ఎ

ఉ ప్రసారము 1

6.00 వందేమాతరం 6.02 మంగళధ్వని. కార్యక్రమ వివరణ 6.10 భక్తి రంజని 6.40 మా కిష్టమైనవి 6.45 పొలం పనులు 6.55 జిల్లావార్తల తుత్తరం 7.00 అన్నమాచార్య సమ్మేళనం 7.15 సంగీత కథన 7.30 భక్తిగీతం 7.40 [illegible] వార్తలు 7.45 కర్ణాటక సంగీ[illegible]20 కర్ణాటక సంగీతం 9.00 సంస్కృతములో వార్తలు 9.05 వార్తాలేఖ 9.10 ప్రసార సమాప్తి.

మ ప్రసారము 2

12.40 వార్తలు కార్యక్రమము 1.10 భక్తిగీతం 1.25 పాడి పంట 1.30 కర్ణాటక సంగీతం 1.59 వాతావరణ సూచన 2.10 లలిత సంగీతం 2.30 బాలానందం 3.05 ప్రసార సమాప్తి.

సా ప్రసారము 3

5.30 లలిత సంగీతం 5.05 పొలిటికల్ వార్తలు 5.15 ఉయలో వారలు 5.25 మనిషి పక్షవాతం 5.30 గాయనీగాయకుల 5.55 మాటామంతి 7.15 జలధరల 7.40 పేద్ద సమాచారం 7.45 వార్తాపాని 8.00 మీరు కోరిన పాటలు 8.45 వాద్యబృందం 9.15 వాదన (విజయవాడ నుండి) 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమం 11.10 బాలానందం. ప్రసార సమాప్తి.

హైదరాబాద్ -బి

ఉ ప్రసారము 1

5.30 వందేమాతరం మంగళధ్వని కార్యక్రమ వివరణ 5.40 ఉత్సవరాగాల తీరోత్సవం యువవాణి 7.05 లలిత సంగీతం 7.20 నాజీవితంపై పద్యం 7.30 పిల్లగానే 7.50 విశ్వవిద్యాలయ విద్యార్థులకు 8.10 ఉ ప్ర సీమ 8.20 పాశ్చాత్య సంగీతం 9.00 ఆలాలతరగ గళర 9.30 ప్రసార సమాప్తి

మ ప్రసారము 2

1.45 వాద్య సంగీతం 2.00 పిల్లగానే 2.20 పిల్లగానే 2.30 కన్నడకార్యక్రమము 3.02 ప్రసార సమాప్తి.

సా ప్రసారము 3

యువవాణి 6.30 [illegible] సంగీతం 6.45 లలిత సీమ 7.10 వాడిక (ఉర్దూ) 8.40 పిల్లగానే 1.05 ఉర్దూలో కార్యక్రమము 1.30 శ్రీధారంగానికి కావలసిన అవసరాలు 7.40 సాహిత్య పరిచయం 7.50 కార్ట్ ధారం 8.05 రాగ వైవిధ్య 8.15 రేడియో వార్తాలాపని 8.25 సుగంధగీతి 900 రాగరంజన 9.30 ప్రణాళిక (ఉర్దూలో కార్యక్రమం) 10.30 ప్రసార సమాప్తి.

వ్యాపారంలో నూతన ప్రమాణం సాధించిన భవన నిర్మాణ సంస్థ

న్యూఢిల్లీ, జనవరి 2

కేంద్ర పర్యాటక, గృహనిర్మాణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన ఏర్పాటైన భవననిర్మాణ వ్యవహారాల జాతీయ సంస్థ నేడిక్కడ ముగిసిన త్రైమాసిక కాలంలో 2 కోట్ల 70 లక్షల రూపాయల విలువచేసే వ్యాపారం సాధించింది ఈ సంస్థ వ్యాపారం ఇంత పెద్ద ఎత్తున జరగడం ఇదే ప్రథమం. 1974-75 ఆర్థిక సంవత్సరంలో 10కోట్ల రూపాయల విలువ చేసే వ్యాపారం సాధించాలని ఈ సంస్థ లక్ష్యం పెట్టుకొన్నది. కాగా ఇప్పటికే 6 కోట్ల 60 లక్షల రూపాయల విలువచేసే వ్యాపారం నిర్వహించడం జరిగింది. ఈ సంస్థ ప్రస్తుతం మహారు రూ. 22 కోట్ల విలువచేసే నిర్మాణ పనులను చేపట్టి, అమలు జరుపుతున్నది ఈ అంశాన్ని వ్యాపారంలో ఇప్పటికే జరిగిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొంటే ఈ సంస్థ 1974-76 ఆర్థిక సంవత్సరం లక్ష్యాన్ని తప్పక సాధించగలుగుతుందని చెప్పవచ్చు

హుజూరాబాద్‌లో అంబేద్కర్ వర్ధంతి

(ఆంధ్రభూమి విలేకరి)

హుజూరాబాద్, జనవరి 2

భారతీయ దళిత జాతిసంఘం ఆధ్వర్యాన అంబేద్కర్ వర్ధంతి ఉత్సవం మొన్న జరిగినది.

ఈ సందర్భంగ